


ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం, 24 డిసెంబర్ 2023 9 పేజీలు

# “క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్







మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ :

క్రిస్మస్ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి పండుగను ప్రజలందరూ కలిసి మెలసి సంతోషంగా జరుపుకుంటున్నారని, ఈనెల 25న క్రిస్మస్ పండుగ వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. జీసస్ క్రీస్తు ప్రజలంతా సంతోషంగా ఉండాలని బోధించారని, వీటిని పాటిస్తూ ఆనందంగా జీవించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందించడం జరిగిందని, క్రిస్మస్ రోజున ప్రతి కుటుంబం పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కానుకల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గానికి 1000 క్రిస్మస్ కానుకల చొప్పున జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాలకు 3 వేల కానుకలు పంపిణీ చేయడం జరిగిందని, విందు కొరకు నియోజకవర్గానికి 2 లక్షల రూపాయల చొప్పున 3 నియోజకవర్గాలకు 6 లక్షల రూపాయలు అందించడం జరిగిందని, క్రైస్తవ సోదరులు పండుగను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల తహసిల్దార్, సంబంధిత శాఖ అధికారులు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి



### -జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్

**ఆదిలాబాద్ డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్,**

జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని.జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్త తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా విద్యా, మిషన్ భగీరథ, రహదారులు, భవనాల శాఖ, పంచాయితీ, గ్రామీణాభివృద్ధి, వైద్యం, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమం, టీఎస్ ఆర్టీసీ, శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, వ్యవసాయ మార్కెటింగ్, పశు సంవర్ధక, పరిశ్రమలు, గృహనిర్మాణం, మత్స్య, సహకార వంటి శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా మండలాల ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సర్వ సభ్య సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఆదిలాబాదు, బోథ్, ఖానాపూర్ శాసన సభ్యులు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు లను జడ్పీ చైర్మన్, అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ గణపతి, ఆయా మండల జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సంస్కార్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**భైంసా,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాలలో శనివారం జాతీయ రైతుదినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు రైతుల వేషధారణలో వ్యవసాయ పనులను నిర్వర్తించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ దేశానికి రైతన్నలు ఆరుగాలం శ్రమించి తమ కష్టంతో దేశానికి ఆహారాన్ని ఉత్పత్తి చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రైతన్నలు శ్రమజీవులుగా,కార్యసాధకులుగా తాము చేస్తున్న వ్యవసాయంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని ధైర్యంగా తట్టుకొని ముందుకు వెళుతున్నారని ప్రశంసించారు. అంతేగాకుండా భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చెప్పినట్లుగా “జై జవాన్–జై కిసాన్”అనే నినాదంలో దేశంలో రైతుల పట్ల ఆయనకున్న అభిమానం తెలియజేసిందని అన్నారు. అటువంటి రైతుల కొరకు రైతు దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు వైకల్యమును జయించి అభివృద్ధి చెందాలి

## జిల్లా సంక్షేమ అధికారిని సావిత్రి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 23 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగులు వైకల్యమును జయించి అభివృద్ధి చెందాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సంక్షేమ అధికారిని సావిత్రి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాత జిల్లా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో




పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేందుకు వచ్చే పది రోజుల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామని భరోసా కల్పించారు. ఈ సమావేశాల్లో సమస్యలపై చర్చించుకొని ముందుకు సాగుదామని వెల్లడించారు. ప్రభుత్వము ప్రవేశపెట్టే సంక్షేమల పథకాలు పొందడం కోసం దివ్యాంగులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే ముందు దివ్యాంగులు పలు సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం పై డి డబ్ల్యు ఓ కార్యాలయం సిబ్బంది తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని, అన్హరులకు మూడు చక్రాల సైకిల్ అందజేస్తున్నారని, ఆన్లైన్లో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేస్తే ఎటువంటి ఫలితం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏడాదికి ఒకసారి నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తమను గుర్తించడం లేదని, సదరం క్యాంపులో సమయంలో వైద్యులు నిర్లక్ష్య ధోరణిని వ్యవహరిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సదరం క్యాంపులు జరుగుతున్నప్పటికీ కొమురం భీమ్ జిల్లాలో జరగడంలేదని వెల్లడించారు. దివ్యాంగులకు పెన్షన్లు సకాలంలో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంకు 60 శాఖల అధికారులు హాజరు కావలసి ఉన్నా మూడు శాఖలకు తప్ప ఇతర ఏ శాఖకు చెందిన అధికారులు పాల్గొనడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు గైహాజరుతో తమ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులు చదువులో రాణిస్తున్నప్పటికీ తమకు ఎటువంటి ఉద్యోగాలు కల్పించడం లేదని, రుణాలు సైతం ఎవరికి ఇప్పించడం లేదని ఆరోపించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల మొదటి వారంలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, మీసేవ నిర్వాహకుల నిర్లక్ష్యంతో దివ్యాంగులకు పెన్షన్స్ రావడం లేదని, జిల్లా మండల సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలకు జిల్లా అధ్యక్షుడిగా కలెక్టర్ ఉండాలని పలు డిమాండ్లు చేశారు. కొమురం భీం జిల్లాలో 9,000 మందికి సదరం ధృవపత్రాలు కలిగి ఉన్నారని, అందులో 40 శాతం బోగస్ వికలాంగులు ఉన్నారని వారిని గుర్తించి ధ్రువపత్రాలను తొలగించాలని డిమాండ్ చేశారు. దీనికిగాను 2009 నుంచి సదరం ధ్రువపత్రాలపై సర్వే చేపట్టాలని సూచించారు. పలు ప్రభుత్వ శాఖల్లో వికలాంగులకు మంజూరయ్యే నిధుల్లో అవకతవకలు జరుగుతున్నాయని వీటిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఇఓ ఉదయ బాబు, డి ఆర్ డి ఏ కార్యాలయ డిపిఎం అన్నాజీ, పెన్షన్లకు సంబంధించిన డీపీఎం యశోద, పిడబ్ల్యుడి హెల్ప్ లైన్ ఎఫ్ ఆర్ ఓ రవి, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇస్లాం, ఉపాధ్యక్షుడు నారాయణ గౌడ్ తో పాటు జిల్లాలోని పలు మండలాల దివ్యాంగులు , జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలి

**-బోథ్ సివిల్ కోర్టు,జడ్జి బి హుస్సేన్**



**నేరడిగొండ డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్,**

గ్రామాన్ని గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దటానికి గ్రామస్తులు కృషి చేయాలని. బోథ్ సివిల్ కోర్టు,జడ్జి బి హుస్సేన్,అన్నారు న్యాయ సేవాధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వాగ్ధరి గ్రామంలో న్యాయ విజ్ఞాన్ అవగాహన సదస్సులో, గ్రామస్తులకు చట్టాల గురించి అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాట్లాడుతూ ప్రజలు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. యువత చదువుల్లో రాణించి క్రీడల వైపు ఎక్కువ మొగ్గు చూపాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన పెంపొదించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జడ్జి బి హుస్సేన్ గ్రామస్తులకు, విద్యాహక్కు బాల్య వివాహాలు,మోటారు వెహికిల్ యాక్ట్, సైబర్ నేరాలు, లోక్ ఆదాలత్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్, న్యాయవాది ఆడెపు హరీష్, కోర్టు సూపరిండెంట్ శేఖర్ రెడ్డి, సర్పంచ్ ఎంపిపి రాథోడ్ సజన్, బోథ్ ఎంపిపి తుల శ్రీనివాస్ ఎక్సైజ్ శాఖ సిఐ రాజమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ రైతు దినోత్సవం రోజు వ్యవసాయంలో జన్నారం శ్రీకృష్ణవేణి విద్యార్థుల సాయం

**జన్నారం డిసెంబర్23,సూర్య మేజర్ న్యూస్**

మానవ నాగరికత వికాస ఏకైక మాధ్యమం వ్యవసాయ రంగమే మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివాస్ ను నిర్వహిస్తారు. సమస్యల సంసారంలో చెమటలే రైతులకు పెట్టుబడులవుతున్నాయి, ఆకలిని దిగమింగి లోకం ఆకలిని తీర్చగల వారే రైతులు ఈరోజు కిసాన్ దినోత్సవం సందర్భంగా జన్నారం మండలంలోని శ్రీకృష్ణవేణి విద్యార్థిని విద్యార్థులు వ్యవసాయంలో సహాయం కోసం పంట పొలంలోకి దిగి వరి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ కర్షకులు మట్టి నమ్మే గట్టు మనుషులు రైతే రాజు కర్షకులే దేశానికి వెన్నుముక అన్న మాటలు నీటి మీద రాతలు అవుతున్నాయి అప్పుల బాధలు ,కరువు కాటకాలు, మద్దతు ధర లేక సతమతమవుతున్నాడు రైతుల యొక్క కష్టాలు విద్యార్థులకు తెలియాలి అనే ఉద్దేశంతో ఈరోజు పంట పొలంలో విద్యార్థులు వరి మొక్కలు నాటి వారికి సహాయం అందించడం జరిగింది అని పాఠశాలలో భోజన సమయంలో విద్యార్థులు అన్నం ను వృధాగా పడవేస్తున్నారని వారికి అన్నం పరబ్రహ్మ స్వరూపం అని వరి పంట యొక్క విలువను చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేఘన , సంగీత, సుధారాణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువులను అందజేసిన మదన్ గిత్తే

**గుడిహత్నూర్: డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోనిడోంగర్గావ్ గ్రామానికి చెందిన దోమ కుంట సుధాకర్ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యి సర్వం కోల్పోయారు నిరాశ్రయులయిన వారిని సామాజిక కార్యకర్త జై దేవి మెడికల్ యజమాని మదన్ గిత్తే పరామర్శించి తన వంతు సహాయాన్నివారికి అందజేశారు 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు దుప్పట్లు అందజేశారు ఆయ వెంట ముండే గణేష్, బండారి రవీందర్, సంజీవ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.

**ఆదిలాబాద్ డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్,**

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని సెయింట్ పాల్ స్కూల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థులు గౌరవ వందనం సమర్పించి ఘనంగా స్వాగతించారు. తదనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలన్నారు. కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ఇరువురికి తినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పరువు కోసం హత్య చేయడానికి సిద్ధమైన ప్రియురాలి,తల్లితండ్రులు

**-ప్రేమ వ్యవహారంలో కిరాయి హంతకులతో హత్యాయత్నం చేయించిన,ఉష్కెం రఘుపతి**
**-15 లక్షలతో హత్యకు ఒప్పందం.**
**-పరారీలో కౌన్సిలర్ రఘుపతి,భార్య పరారీ.**
**-వంశీ అనే యువకుడికి తీవ్రగాయాలు,**
**-ఈ కేసులో ఆరుగురు పై కేసు నమోదు, నలుగురి అరెస్ట్,**
**-వివరాలు వెల్లడించిన,ఆదిలాబాద్ డీఎస్పీ వి ఉమెందర్.**




**ఆదిలాబాద్ డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్,**

సంచలనం సృష్టించిన హత్యాయత్నం కేసులో కీలక వివరాలను శనివారం స్థానిక మావల పోలీస్ స్టేషన్ నందు ఆదిలాబాద్ డిఎస్పి వి ఉమేందర్,పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఆ క్రమంలోఆదిలాబాద్ లోని మావల కౌన్సిలర్ రఘుపతి రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగిన వ్యక్తి అతనికి ఒక కూతురు,ఆమె ఎస్సీ కులస్తుడైన వంశీ,తో పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారడం జరిగింది. అది తెలిసిన రఘుపతి,వంశీ, రెండు సంవత్సరం క్రితం ఆయన ఫామ్ హౌస్ కు తీసుకొని వెళ్లి మళ్లీ తన కూతురు వెంటపడితే చంపేస్తాను అని బెదిరించి పంపాడు.ఆ తర్వాత కూడా వాళ్ళిద్దరూ తరచుగా మాట్లాడుకోవడం తెలుసుకున్న రఘుపతి, అతనిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నాడు.చౌహన్ రవి కెఆర్కె కాలనీకి చెందిన వ్యక్తి ఇతను గతంలో జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో ముద్దాయి. గతంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ దొంగతనం కేసులో జైలుకు వెళ్లి వచ్చినాడు.జైలు నుండి వచ్చిన తర్వాత రవి మరియు అతని మిత్రుడు అశోక్,ఇద్దరు కలిసి గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తేది 25.11.2023 రోజున శాంతినగర్ లో ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు రవి, మిత్రుడైన ఉష్కెం రఘుపతి,తో కలవగా ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్ళినావు అని అడగగా దొంగతనం, కేసులో జైలు నుండి వచ్చినానని రవి తెలిపాడు.ఒక వ్యక్తిని జీపుతో గుద్ది చంపాలి అని చెప్పి అందుకు 15 లక్షల రూపాయలు ఇస్తానని రఘుపతి ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఎందుకంటే జీపుతో గుద్దితే యాక్సిడెంట్ కేసుగా నమోదు అవుతుందని అతని మీద అనుమానం రాదు అని అడ్వాన్సుగా రఘుపతి రవికి లక్ష రూపాయలు ఇచ్చి ఎన్నికల తర్వాతనే హత్య జరగాలని చెప్పి ఒప్పందం చేసుకున్నాడు.తేదీ 28/11/2023 నాడు రవి, అశోకు,లు దస్నాపూర్ రఘుపతి ,ఆఫీస్ కి వెళ్లగా ఆఫీస్ ముందు నుండి యాక్టివా బండి పై వెళ్లిన వంశీ అనే యువకుడిని చూపించి ఇతనిని చంపాలి అని చెప్పారు. ఆ తర్వాత రఘుపతి అతని క్రెటా కారులో వీరిద్దరిని తీసుకువెళ్లి వంశీ ఇల్లు చూపించినాడు.అతని భార్య కూడా వంశీ ఎలాగైనా చంపాలని వాళ్ళ పరువును కాపాడాలని వీరిద్దరిని కోరారు,రవి, ఐదు లక్షలు అశోక్ కు ఇస్తాను అని చెప్పాడు. అక్కడినుండి వీరిద్దరూ వంశీ ఇంటికి వెళ్లి రక్కి నిర్వహించారు.రవి, అశోక్ కు ఒక జీపును కావాలని చెప్పగా అశోక్ అతని మిత్రుడైన దిల్షాద్ కు చెప్పి ఏదైనా ఒక పాత జీపు కావాలని అడిగినాడు,అందుకు జీపు ఓనర్ కు 20,వేల రూపాయలు మాట్లాడినందుకు దిల్షాద్, కు 20వేల రూపాయలు ఇస్తానని చెప్పాడు. దిల్షాద్, జీప్ ఓనర్ రాజుతో ఫోన్లో మాట్లాడి వినాయక చౌక్ లో కలుసుకున్నారు. జీపుతో ఒకరిని ఢీ కొట్టి చంపాలి ఉన్నదని 20000 ఇస్తానని ఒప్పుకున్నారు.17/12/2023 రోజున రవి, అశోక్లు 50,వేలు ఇచ్చి జీప్ తీసుకుని రమ్మని రవికి చెప్పగా, అశోక్,దిల్షద్, తో మాట్లాడి అతనికి 20 వేలు ఇవ్వగా, దిల్షాద్ రాజుకు, పది వేలు, ఇచ్చి మిగితా పది వేలు తను తీసుకున్నాడు. ఎన్టీఆర్ చౌరస్తా నుండి అశోక్, కమాండర్ జీపును తీసుకొని కేఆర్ కే కాలనీ కి వెళ్ళాడు. ఆ తర్వాత రవి మరియు అశోకులు ఇద్దరూ సాయంత్రం వంశీ ఇంటి వైపు ఒకసారి వెళ్లి వచ్చారు.వంశీ ఉదయం 5 గంటల తర్వాత పాల కోసం మణిపూర్ కాలనీ మిల్క్ డేరి కి వెళ్లి అక్కడి నుండి ఆదిలాబాద్ టౌన్ కు వెళ్తాడని.తేదీ 18/12/2023 రోజున ఉదయం 5 గంటలకు రవి,అశోకులు ఇద్దరు కేఆర్కే నుండి కమాండర్ జీపులో కొత్తవాడ కు వెళ్లారు.అక్కడ అశోక్ జీప్ డ్రైవ్ చేయగా రవి వెనకాల కూర్చుని కొత్త వాడ మూలమలుపు వద్ద వాహనం ఆపి,వంశీ కొరకు వేచి ఉన్నారు. సుమారు ఉదయం 5:30 గంటల ప్రాంతంలో వంశీ తన స్కూటీ పై తన ఇంటి నుండి మావల ప్రధాన రహదారికి రాగానే అశోక్ జీప్ స్టార్ట్ చేసి అతని స్కూటీ వెనకాలే వెంబడించారు.స్మశాన వాటిక దగ్గరలో రాగానే ఒక్కసారిగా వేగం పెంచి వెనక నుండి బలంగా ఢీ కొట్టాడు, దాంతో వంశీ కిందపడ్డాడు,మళ్లీ రివర్స్ తీసుకొని,ముందుకు వెళ్లే క్రమంలో జీపు ఎలక్ట్రిక్ పోలుకు తగిలి, పోలు విరిగి యాక్టివా బండిపై పడినది, అది చూసి వారు అక్కడి నుండి పారిపోయారు.వంశీ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా మొదటగా రాజు దిల్షాద్ అశోక్, రవి, లను అరెస్టు చేశారు. వీరి వద్దనుండి సుమారు రూ 18,500/- నగదు , 4 మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్, ఒక కారును స్వాధీనం చేసుకోన్నారు.మావల కౌన్సిలర్ రఘుపతి అతని భార్య పరారీలో ఉన్నారు.ఈ కేసు,దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన సిఐ రూరల్, సీఐ జైనథ్, సిఐ సిసిఎస్,ఎస్ఐ మావల, ఎస్ఐ రూరల్ ఐడి పార్టీ రమణయ్య, కరీం, సిసిఐ పోలీస్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 28 న,అంతర్జాతీయ వికలాంగుల, దినోత్సవము వేడుకలు.

**ఆదిలాబాద్ ,డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

,అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని.ఈ నెల 28 న ఉదయం.11.00 గం.లకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవము వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,అధికారి మిల్కా,శనివారం పత్రిక,ప్రకటనలో తెలిపారు.ఇట్టి వేడుకలకు జిల్లాలోని అన్ని కేటగిరీల వికలాంగ అసోసియేషన్ సభ్యులు నాయకులు. వికలాంగ స్వయం సహాయక గ్రూపు సభ్యులు,వికలాంగ గ్రూపు సభ్యులు స్వచ్ఛంధ సంస్థలు పాల్గొనవల్సిందిగా కోరారు. ఇట్టి వేడుకలకు ప్రజా ప్రతినిధులు, వికలాంగుల సంఘాలు, ఇతర జిల్లా ఉన్నత అధికారులు విచ్చేయుచున్నారని తెలిపారు.ఈ వేడుకలను మహిళా,శిశు, వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తారని తెలిపారు.

## ఓంకార ఆశ్రమంలో గీతా జయంతి వేడుకలు

**చింతలమానేపల్లి,డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామంలో గల ఓంకార ఆశ్రమంలో గీతా జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా పూజ, లలిత సహస్రనామ పారాయణము, గీతాయజ్ఞము నిర్వహించారు. శ్రీ విష్ణు దేవానంద గిరి స్వామి, శ్రీ నారాయణ నందగిరి స్వామి, శ్రీ సదాశివ నందగిరి స్వామి, శ్రీ అభేదా నందగిరి స్వామి, శ్రీ జగదీశ్వరానంద గిరి స్వాములు భక్తులకు సత్సంగాలు బోధించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం.. కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, చౌదరి నానయ్య ఎంపీపీ దుబ్బుల నానయ్య, వెలుముల మల్లయ్య, వివిధ గ్రామాల భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ 99 వ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చెయాలి -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ పిలుపు

**ఆదిలాబాద్ డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్,**



ఈనెల 20 నుండి 26 వరకు జరుగు సిపిఐ పార్టీ 99 ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలనిసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ పిలుపునిచ్చారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ సిపిఐ మండల కార్యదర్శి ఎస్ కే ఉస్మాన్, ఆధ్వర్యంలో గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందర సిపిఐ పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యాతిథులుగా,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిల్క దేవిదాస్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ నెల 20 నుండి 26 వరకు జరుగు సిపిఐ 99 ఆవిర్భావ వేడుకలను జిల్లా వ్యాప్తంగా అన్ని మండల గ్రామ స్థాయిలలో అరుణ పతాకలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని సూచించారు.సిపిఐ పార్టీ చరిత్ర ఘననీయమన్నారు.1925 డిసెంబర్ 26న కాన్పూర్లో, ఆవిర్భవించినటువంటి సిపిఐ పార్టీ ఆవిర్భవించినాడే దున్నే వారికి భూమి కావాలన్న,పార్టీ ఆధ్వర్యంలో లక్షల ఎకరాల భూమిని,పేద ప్రజలకు పంచిన చరిత్ర పార్టీ కి ఉన్నదని అన్నారు.నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో పోరాటాలు, చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు.ఈ నెల 26 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసే కార్యక్రమానికి పార్టీ ప్రజా సంఘాలు, విద్యార్థి యువజన, కార్మికులు,కర్షకులు,మేధావులు, అందరూ పాల్గొని జయప్రదం చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్, మండల నాయకులు, ఎం మారుతి,జి.జంగ,ఎం లక్ష్మణ్ లస్మన్, వెంకటేష్ ,అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన జవారే రాహుల్

**తానూర్,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్**



తానూర్ మండలంలోని బోల్సా గ్రామానికి చెందిన జవారే రాహుల్ తన విద్యార్థి దశ నుండే విద్యా రంగంలోని సమస్యలపై ఆందోళనలు చేపడుతూ విద్యార్థుల సమస్యలను తీర్చడానికి కృషి చేసేవారు. ఆయన కృషికి ఫలితంగా తెలంగాణ రాష్ట్ర అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు కారణమైన బండ సురేందర్ రెడ్డి, కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి,గొల్లపల్లి రాజు గౌడ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా చొరవ చూపుతానని అన్నారు.

సూర్య



## ప్రభుత్వపాఠశాలఉపాధ్యాయులకు,విద్యార్థులకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమం



**భైంసా,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం కామోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల వారి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులకు,ఉన్నత తరగతి విద్యార్థులకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా గురుకృపా కళాశాల అధ్యాపకులు అల్లకొండ నరేష్ గౌడ్ సిపిఆర్ చేసే విధానాన్ని వివరించారు.అనంతరం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పెరిగిపోతున్న గుండె మరణాలను సిపిఆర్ ద్వారా తగ్గించవచ్చు అని అన్నారు.అంతేకాకుండా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గురుకృపా కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సుభాష్, నర్సయ్య, సీమతాయి,గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ పాఠశాలలో "నో బ్యాగ్ డే" కార్యక్రమం.

**భైంసా,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పులేనగర్ ఉన్నత పాఠశాలలో 4వ శనివారం సందర్భంగా"నో బ్యాక్ డే"కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్,పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు ఎస్.పోతన్న మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల భారం,చదువు ఒత్తిడి ని తగ్గించడం కొరకు పాఠశాలలో" నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు రకరకాల ఆటలతో సంతోషంగా,ఉత్సాహంగా గడిపారు. అంతేకాకుండా శారీరక దారుఢ్యం కొరకు విద్యార్థులకు యోగాను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





# మేలుకో వినియోగదారుడా.. మేలుకో

### -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ :**

మేలుకో వినియోగదారుడా.. మేలుకో, కొనుగోలు చేసిన ప్రతి వస్తువు విషయంలో మోసపోయిన, నష్టపోయిన సత్వర న్యాయం పొందే సమయం ఆసన్నమైందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్



కుంట, ప్రధాన కార్యదర్శి తౌటం చేతన సోనీ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు కాపాడే విధంగా 2020లో సి.సి.పి.ఏ. (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ) స్థాపించడం జరిగిందని, దీని ద్వారా ఫిర్యాదు చేసిన 30 రోజుల్లోగా సంబంధిత ఫిర్యాదును కోర్టుకు నివేదిక సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. వినియోగదారుల కంప్లైంట్ మానిటరింగ్ కమిటీ ద్వారా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వినియోగదారులేనని, ప్రతిరోజు అనేక రకాలైన వస్తువులను కొనుగోలు చేసి సేవలను పొందడం ప్రభుత్వం వినియోదారుల పరిరక్షణ చట్టం ద్వారా భద్రతా హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, విన్నవించుకునే హక్కు, ఆరోగ్యకరమైన హక్కు, పరిసరాలను పొందే హక్కు, వినియోగదారుల విద్య పొందే హక్కు, నష్టపరిహారం పొందే హక్కులు కల్పించడం జరిగిందని



తెలిపారు. తూనికలు కొలతలు, ఎం.ఆర్. పి. ధరలు, నాణ్యమైన సరుకులు, వంటగ్యాస్, రేషన్, ఇంధనం, విద్య, వైద్య సేవలు లాంటి అన్ని సేవలను పొందే హక్కు ప్రతి వినియోగదారుడికి ఉందని అన్నారు. 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ నూతన చట్టం వినియోగదారులకు ఆయుధంగా నిలిచిందని, అక్రమ పద్ధతుల లావాదేవీలను నిరోధిస్తుందని, ఆన్లైన్ అమ్మకాలు, ప్రత్యక్ష అమ్మకాల లాంటి క్రమ లావాదేవీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వస్తు ఉత్పత్తి, నాణ్యత లోపం వినియోగదారునికి హాని, నష్టం జరిగినప్పుడు 2019 చట్టం ద్వారా వినియోగదారుడికి న్యాయం అందించేందుకు కృషి చేయడం



జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వినియోగదారులుగా తమ హక్కుల రక్షణ, అవినీతి, అక్రమ వ్యాపారాల నియంత్రణకు కృషి చేయాలని, ఆరోగ్యకరమైన సామాజిక జీవనం సాధ్యం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న నూతన తుడుం దెబ్బ,డివిజన్ కమిటీల ఎన్నిక

### -తుడుం దెబ్బ నూతన జిల్లా అధ్యక్షులు పుర్కా బాపూరవ్

**ఆదిలాబాద్ డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్,**

ఈనెల 26న నూతన తుడుం దెబ్బ డివిజన్ కమిటీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు, తుడుం దెబ్బ నూతన జిల్లా అధ్యక్షులు పుర్క బాపు రావ్ తెలిపారు.శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివ్వాలర్పించిన ,అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు, ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న తుడుం దెబ్బ మండల డివిజన్ కమిటీలను, రద్దు చేస్తూ తీర్మానించడం జరిగిందన్నారు. తిరిగి ఈ కమిటీలను ఈ నెల 26 తేదీన అమరవీరుల స్తూపం వద్ద నూతన డివిజన్ కమిటీలను ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికలకు తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా నాయకులు, తొమ్మిది ఆదివాసి తెగల నాయకులు ,సార్ మేడిలు పటేల్, లో అనుబంధ సంఘాల నాయకులు, వచ్చి ఎన్నికను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు తొడసం శంకర్,రామెళ్ళి బొజ్జన్న,గెడం భారత్ జిల్లా కార్యదర్శి పెందుర్ రఘునాథ్, భగవంత్ రావ్, అర్క రమణ,సోయం భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.



## సి ఆర్ డి సంస్థ ఆధ్వర్యంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇన్సూరెన్స్ గురించి అవగాహన

**తానూర్,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని బెల్ తరొడ గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో సి ఆర్ డి సంస్థ ఆధ్వర్యంలో శనివారం కో-ఆపరేటివ్ బ్యాంక్ లో ఉండే ఇన్సూరెన్స్ ల లాభాల గురించి రైతులకు కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనాథ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంక్‌లో ద్వారా లభించే ప్రతి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అన్నారు.అంతేకాకుండా రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా సి ఆర్ డి సంస్థ బ్యాంక్ మేనేజర్ శ్రీనాథ్ చేతుల మీదగా ద్వారా రైతులకు రేయిన్ పైప్ మీమాయిల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది, సి ఆర్ డి సంస్థ ప్రతినిధి కాసా దత్తు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహభావం పెంపొందించే వేదిక లిక్రీడా పోటీలు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్:** స్నేహభావం పెంపొందించడం, ఎంచుకున్న లక్ష్యాన్ని ఏకాగ్రత, పట్టుదలతో సాధించడానికి క్రీడా పోటీలు వేదికగా పనిచేస్తాయని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన 3వ వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్ తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక క్రీడా పోటీలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, తన పాఠశాల రోజులు, ఐ.ఏ.ఎస్. శిక్షణ పొందిన రోజులు గుర్తుకు వచ్చాయని అన్నారు. క్రీడ పోటీలలో గెలుపు, ఓటములు సహజమని, మన మధ్య స్నేహభావం పెంపొందడానికి క్రీడా పోటీలు ఒక వేదిక అని అన్నారు. విద్యార్థులు పోటీలలో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం పాఠశాలలు, తల్లితండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు విద్యలు రాణిస్తూ మార్కులు సంపాదించడం మాత్రమే లక్ష్యంగా ఎంచుకుంటున్నారని, క్రీడల ద్వారా మనం అనేక అంశాలను నేర్చుకుంటామని, సమన్వయం, మద్దతు, నాయకత్వం, అందరితో స్నేహాన్ని పెంచుకోవడం నేర్చుకోవడంతో పాటు ఓటమి ఎదురైనప్పుడు ఎదుర్కొనే సామర్థ్యం, ఓటమికి కారణాలు తెలుసుకొని తిరిగి విజయాన్ని సాధించే మెలకువలు సంపాదించుకుంటామని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడంలో అవసరమైన ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణ అలవాటు అవుతాయని తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్రీడా పోటీల సందర్భంగా విద్యార్థులకు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవం

**భైంసా,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్** భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో శనివారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..




# బ్రహ్మేశ్వరం ఆలయాన్ని సందర్శించిన ముధోల్ ఎమ్మెల్యే

**లోకేశ్వరం,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్** లోకేశ్వరం మండలం బ్రహ్మేశ్వర్ గ్రామ ఆలయంలో దశాబ్ద కాలం పాటు సేవలందించిన శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామి వారి 4వ పుణ్యతిథి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా స్వామీజీ మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడూ చిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నాయకులు,భక్తులు తదితరులు ఉన్నారు.



# ఆదరించండి అక్కున చేర్చుకుంటాం

## -వాసిరెడ్డి సీతారామయ్య



**శ్రీరాంపూర్, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్కే ఫై మరియు ఆర్కే న్యూటెక్ ఆర్కే సిక్స్ గనులలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులు ఏఐటీసీని ఆదరిస్తే అక్కున చేర్చుకుంటామన్నారు. గత గుర్తింపు కార్మిక సంఘాలు 11 సంవత్సరాలు కార్మికులను మరియు కార్మిక హక్కులను కాలరాసాయని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న టీబీజీకేఎస్ సర్కారు సంఘం గతంలో గెలవడం వల్ల సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి సంస్థకు వచ్చిన లాభాలను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు మళ్లించడం జరిగింది. దాని ద్వారా నేడు సింగరేణి సంస్థ ఆర్థికంగా దివాలా తీసింది అని కార్మికులకు చెల్లించాల్సిన జీతాలకు కూడా బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చింది. గతంలో పనిచేసిన గుర్తింపు కార్మిక సంఘంలో ఉన్న నాయకులు తిరిగి మళ్ళీ కార్మికులను మోసం చేయడానికి మూడు రంగుల కండువా వేసుకొని కార్మికులను మోసం చేయడానికి వస్తున్నారని నేడు సింగరేణి కార్మిక వర్గం వారికి తగిన గుణపాఠం చెప్పవలసిందిగా వారు ఈ సందర్భంగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సాయుధ పోరాట అమూర వీరులు స్థాపించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గత 80 సంవత్సరాలుగా నేడు సింగరేణి కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ నాయకుల ప్రాణ త్యాగం ఉందన్నారు.నేడు అనుభవిస్తున్న హక్కులు ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్నవేనని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. సర్కారు సంఘాలు గెలవడం ద్వారా సంస్థ మనుగడ కార్మికుల సంక్షేమం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు ఉంటాయన్నారు. గతంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కార్మికులు స్వేచ్ఛగా గెలిచిన సంఘాలను ప్రశ్నించేవని నేడు సర్కారు సంఘాలు గెలవడం ద్వారా కార్మికులు గుర్తింపు కార్మిక సంఘం సర్కారు సంఘాలను చూసి భయపడే పరిస్థితి సింగరేణిలో నెలకొంది అన్నారు. సింగరేణిలో ఏఐటియుసి గెలవడం ద్వారా సంస్థకు కార్మికులకు పూర్వ వైభవం వస్తుందన్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని ఆదరించితే రాబోయే రోజుల్లో ప్రతి సింగరేణి కార్మికుడికి 250 గజాల భూమి 20 లక్షల వడ్డీ లేని రుణం యాజమాన్యం చేత ఇప్పిస్తామని కోల్ ఇండియాలో అమలవుతున్న పెరిక్స్ పై ఇన్కమ్ టాక్సును యాజమాన్యమే చెల్లించే విధంగా చేస్తామన్నారు. అదేవిధంగా అనేక పోరాట చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి చుక్క నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఈ సందర్భంగా కోరారు.ఆర్కే ఫై గనిలో 212 మంది కార్మికులు మరియు ఆర్కే న్యూటెక్ గనిలో 180 మంది కార్మికులు చేరారు గతంలో టీబీజీకే స్పీట్ కార్యదర్శిగా పనిచేసిన ఆర్కే న్యూట్ కార్యదర్శి జంపయ్య చకినాల నరసయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్మికులు ఏఐటీసీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కే వీరభద్రయ్య ముసుకే సమ్మయ్య శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్ సంపత్ గొర్రె నర్సయ్య ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి ఫిట్ కార్యదర్శి గునిగంటి నరసింగరావు ఆకుల లక్ష్మణ్ గజ్జి రమేష్ సంఘం సదానందం వంగరి రాజేశ్వరరావు అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత హబ్ ద్వారా మహిళల అభివృద్ధి

## మహిళా సాధికారత హబ్ జిల్లా కో-ఆర్డినేటర్ సౌజన్య

**మంచిర్యాల,డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ :**




బాలికల, మహిళల సంరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కొరకు మహిళా సాధికారత హబ్ కృషి చేస్తుందని మహిళా సాధికారత హబ్ జిల్లా కో-ఆర్డినేటర్ సౌజన్య అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లిలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, తాళ్ల గురిజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లలో హబ్ జెండర్ స్పెషలిస్టులు విజయ, మౌనిక లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత హబ్ జిల్లా కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆదేశాల మేరకు మహిళా సాధికారత హబ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో బాలికలు, మహిళల సంరక్షణ కొరకు చేపట్టిన కార్యక్రమాలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తుస్తున్నామని తెలిపారు. భేటీ బచావో - భేటి పడావో, లింగ వివక్షత, లింగ సమానత్వం, బాలిక విద్య, బాల్యవివాహాల నిరోధక చట్టం, గుడ్ టచ్-బాడ్ టచ్,



సైబర్ క్రైమ్, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 100, సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ 14567 తదితర అంశాలపై వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీచేస్తుంది




**శ్రీరాంపూర్, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ టీబీజీకేఎస్ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీచేస్తుంది అని తెలిపారు. కొంతమంది తమ స్వలాభం కోసం యూనియన్ని వదిలారని, టీబీజీకేఎస్ లో మెరుగైన నాయకత్వం ఉంది అని కార్యకర్తలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. కోల్ ఇండియాలో లేని హక్కులను టీబీజీకేఎస్ సంఘం కార్మికులకు సాధించి పెట్టింది అని తెలిపారు, ప్రైవేటీకరణకు మొదట ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ,ఐఎన్టియుసి సంఘం అని, బీజేపీ ప్రభుత్వం ఇపుడు దానిని కోన్సగిస్తుంది అని అన్నారు. ఏఐటీయుసీ సంఘం సింగరేణి లో కాంట్రాక్టీకరణ ఔట్సోర్సింగ్ వ్యవస్థలను తీసుకొని వచ్చింది అని,సింగరేణిలో కొత్తగా దాదాపు 20వేల ఉద్యోగాలు కారుణ్యనీయమకల ద్వార కల్పించింది టీబీజీకేఎస్ అని అన్నారు,యువ కార్మికులు మా వైపే ఉన్నారని తెలిపారు. సింగరేణి పరిరక్షింపబడలన్నా, హక్కులు సాధించాలన్న కేవలం టీబీజీకేఎస్ కే సాధ్యమని తెలిపారు. యూనియన్ కు యువనాయకత్వం వస్తుందని కార్మికులు అలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద మల్లారెడ్డి, ఎనుగు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, బండి రమేష్, పానుగంటి సత్తయ్య, అన్నయ్య, అశోక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తితో పాటు ఉద్యోగులు సంక్షేమానికి పెద్దపీట

**- సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ముందుకు సాగుతున్న సింగరేణి**

**- శ్రీరాంపూర్ జీఎం బి. సంజీవరెడ్డి**





**నస్పూర్, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు ఉద్యోగుల సంక్షేమనికి పెద్దపీట వేస్తుందని శ్రీరాంపూర్ జీఎం బి. సంజీవరెడ్డి అన్నారు. శనివారం శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 133 సంవత్సరాల చరిత్రలో ఎన్నో ఒడిదొడుకులను ఎదురుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 70మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నెల వరకు సంస్థ 50మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించగా శ్రీరాంపూర్ ఏరియా 81 శాతం ఉత్పత్తి సాధించిదన్నారు. ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని కోరారు. విద్యుత్ రంగంలో జైపూర్ పవర్ ప్లాంట్ నుండి 1200మెగా వాట్స్ ఉత్పత్తి చేస్తూ దేశంలోనే మొదటి, రెండవ ర్యాంక్ లో నిలిచామన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ ద్వారా 227 మెగా వాట్స్ ఉత్పత్తి సాధిస్తూ రెండవ స్టేజ్ లో 230 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ప్రయత్నలు చేస్తున్నామన్నారు. 2024 డిసెంబర్ వరకు ఇది పూర్తయితే సోలార్ ద్వారా 554 మెగా వాట్స్ విద్యుత్ వస్తుందని తెలిపారు. కొత్త గనుల ఏర్పాటు తో సింగరేణి సంస్థ జీవిత కాలం మరో 100సంవత్సరాలు పెరుగుతుందన్నారు. సింగరేణిలో ఇప్పటి వరకు 15వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఉద్యోగులకు సంస్థ సాధించిన లాభాల్లో వాటా చెల్లిస్తున్న ఏకైక సంస్థ సింగరేణి అన్నారు. ఉత్పత్తితో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీరాంపూర్ ఏరియా లో 9200మంది ఉద్యోగులు పనిచేస్తుండగా ఇంకా 15సంవత్సరాల భవిష్యత్ ఉందన్నారు. అనంతరం ఉత్తమ అధికారులు, ఉద్యోగులను సన్మానించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.



## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**మంచిర్యాల రూరల్ , డిసెంబర్ 23 , సూర్య మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖసంతోషాలకు నిలయమని ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజంలో ఉత్సాహంగా మరియు ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని , పండుగల ద్వారా సంతోషం వెల్లి విరుస్తుందని మరియు సోదర భావాన్ని పెంపొందించుకోవడం జరుగుతుందని ముందస్తుగా క్రిస్మస్ వేడుకలలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ అంతర్జాతీయ పాఠశాలలో జరిగిన వేడుకలను ఉద్దేశించి క్రిస్మస్ కార్నివాల్ కు హాజరై కేక్ ని కట్ చేసి అట్టహాసంగా ప్రారంభిస్తూ నిర్వాహకులు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినివిద్యార్థులకు మరియు హాజరైన వారి తల్లిదండ్రులను ఉద్దేశించి నిర్వాహకులు మాట్లాడుతూ క్రిస్మస్ క్రీస్తు జన్మదినం రోజున దేశ విదేశాల్లో నూతన సంవత్సర ఆవిర్భావానికి సూచికగా ముందస్తుగా విద్యుత్ కాంతులు మరియు కేరింతల నడుమ బంధు జనప్రీతితో అట్టహాసంగా జరుపుకుంటారని వారు తెలిపారు, ఏసుక్రీస్తు జననం ప్రేమ ఆప్యాయతలకు ప్రతీక గా ఉంటూ శాంతికి చిహ్నంగా నిలుస్తుందని ఆయన జన్మ వృత్తాంతం చాలా గొప్పదని ప్రతి ఒక్కరు విధిగా తెలుసుకొని జీవితంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించి సంతోషంగా జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. క్రైస్తవులు క్రమం తప్పకుండా వారు ప్రవేశపెట్టినటువంటి బోధనలను పాటించడం చాలా శుభ పరిణామమని తెలియజేస్తూ వారానికొకసారి వారు చేపట్టే సామూహిక ప్రార్థనను లోక సంరక్షణకు చాలా ఉపయోగపడే విధంగా ఉంటుందని కొనియాడారు. యేసు క్రీస్తు జన్మించిన విధానం లోకానికే రక్ష లాంటిదని తెలిపారు. ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల్లో అన్ని మతాలకు సమతుల్యంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలను సంబరంగా నిర్వహించుకోవడం సువర్ణావకాశంగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఆలయాలకు పోటెత్తిన భక్తులు.

**మంచిర్యాల రూరల్ , డిసెంబర్ 23 , సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో పవిత్రమైన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలకు శనివారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. మోక్షద ఏకాదశి అని పిలుచుకునే అత్యంత పవిత్ర పండుగ ముక్కోటి ఏకాదశి రోజున బ్రహ్మ ముహూర్తం లో ఉత్తర ద్వారా వెంకటేశ్వర సమేత భూదేవి శ్రీదేవి లను అశేషంగా భక్తులు దర్శించుకున్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక విశ్వనాథ ఆలయంలో భక్తులు వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు భట్టాచారి మాట్లాడుతూ తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం సూర్యుడు దక్షిణ యానం నుంచి ఉత్తర యానంలోకి సంచారం చేసే ముందు వచ్చే ఏకాదశి వైకుంఠ ఏకాదశి లేదా పుష్య పుత్రద ఏకాదశి అంటారని హిందూ పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు గరుడ వాహనం పై ముల్లోకాల నుంచి ముక్కోటి దేవతలతో కలిసి భూలోకంలోకి అడుగుపెట్టి భక్తులందరికీ దర్శనం ఇస్తారని అందుకే దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని అష్టాదశ పురాణాల్లో పేర్కొనబడిందని ఇదే రోజున స్వర్గానికి ద్వారాలు తెరుచుకొని ఉంటాయని ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉంటే చాలా వేల సంవత్సరాల పాటు తపస్సు చేసినంత ఫలితం వస్తుందని ఆయన పండుగ విశిష్టతను మరియు ప్రత్యేకతను తెలియజేశారు.

## బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి సదయ్య

**బెల్లంపల్లి డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్ బెల్లంపల్లి :** ఏసీపీ పంతాటి సదయ్య వార్షిక తనిఖీలో భాగంగా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించినారు. ఆయనకి బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, ఎస్ ఐ ప్రవీణ్ మరియు సిబ్బంది సాదర స్వాగతం పలికారు. ఏసీపీ సిబ్బంది యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులు కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులలో నైపుణ్యత కనబరచాలని, ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూ కేసులను త్వరితగతంగా పూర్తి చేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులను గౌరవించి వారి సమస్యలను సహనంతో విని వారి సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ప్రతి ఒక్కరు క్రమశిక్షణ తో మెలగాలని సూచించారు. పట్టణంలో దొంగతనాల నివారణకు రాత్రి పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టపరచాలని, ఎల్లవేళలా పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ కొనసాగించాలని, డయల్ 100 కాల్స్ కు తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ నందు అన్నీ వెర్టికల్స్ సజావుగా కొనసాగేలా ఆయా వెర్టికల్ ఆఫీసర్స్ తమ భాధ్యతలను



నిర్వర్తించాలని సూచించారు. లోక్ అదాలత్ లో భాగంగా రాజీ పడుటకు అవకాశం వున్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు కేసులు పరిష్కారం కొరకు ప్రతిఒక్కరు కృషి చేయాలని, సార్వత్రిక ఎన్నికలు పట్టణ పరిధిలో సజావుగా జరిగినట్లు రాబోవు ఎన్నికలు కూడా సజావుగా జరిగేందుకు ఇప్పటినుండే ప్రతిఒక్కరు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇట్టి ఏసీపీ వార్షిక తనిఖీ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్, ఎస్ ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కుమురం భీం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోనప్ప

**కౌటాల డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్ :** కౌటాల మండలంలో ప్రతి ఒక్కరు యేసు క్రీస్తు మాదిరి ఇతరుల పట్ల ప్రేమ కలిగి జీవించాలని కుమురం భీం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం మండలంలోని విజయనగరం గ్రామంలోని కతోలిక్ చర్చిలో ముందస్తు క్రీస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రజలందరు నడవాలన్నారు. యేసు ప్రజలను ప్రేమించిన మాదిరిగా ప్రజలు ఒకరి పట్ల ఒకరు ప్రేమ కలిగి ఉండాలన్నారు. క్రైస్తవుల కుటుంబాల్లో క్రీస్మస్ పండగ సంతోషాన్ని తెవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్,



ఎంపీటీసీ వసంత్రావు, సర్పంచ్ రాందాస్, ఫాదర్లు సీజో, టామో, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉచిత ప్రయాణంపై టియస్ఆర్టీసీ కీలక ప్రకటనజి

**నిర్మల్, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :** మహిళలు తక్కువ దూరం వెళ్లేందుకూ ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఎక్కుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారు పల్లెవెలుగు బస్సుల్లో వెళ్లాలని టీయస్ఆర్టీసీ యండి జ్జనార్ విజ్ఞప్తి చేశారు.



'దూరప్రాంత ప్రయాణికులకు అసౌకర్యం కలిగించొద్దు. కొందరు మహిళలు అనుమతించిన స్టేజీల్లో కాకుండా మధ్యలోనే బస్సులు ఆపమని సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారు. క్స్నును అనుమతించిన స్టేజీల్లోనే ఆపుతారు' అని ఆయన స్పష్టం చేశారు.

## వైభవంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు

**నిర్మల్ (డిసెంబర్ 23 ) సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సేవ







అనంతరం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను భాజాభజంత్రీల నడుమ ఆలయ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు శాస్త్రోక్తంగా వైకుంఠ ద్వారాన్ని తెరిచారు. ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## న్యూముజ్జి గ్రామానికి బస్సు సౌకర్యం ప్రారంభం

**నిర్మల్ (డిసెంబర్ 23) సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ రూరల్ మండలం న్యూముజ్జ్ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని శనివారం ప్రారంభించారు. గ్రామానికి బస్సుసౌకర్యం లేక విద్యార్థులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే




మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డితో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్సాహంగా.. ఉల్లాసంగా..
# అల్ఫోర్స్ శాంతాక్లాస్ వేడుకలు మరియు క్రిస్మస్ సంబరాలు

**నిర్మల్ (డిసెంబర్ 23)సూర్య మేజర్ న్యూస్ :**
పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని మరియు సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందని మరియు ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖసంతోషాలకు నిలయమని, వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా మరియు ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని పాఠశాల నిర్వాహకులు స్థానిక ఆదర్శ నగర్లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా పండుగ వాతావర్ణం వెల్లివిరిసే విధంగా ఘనంగా ఏర్పాటు చేసినటువంటి "క్రిస్మస్ కార్నివల్" హాజరై కేక్ను కట్చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ దేశవిదేశాల్లో నూతన సంవత్సర ఆవిర్భావానికి సూచికగా ముందస్తుగా ఆకాశమే హద్దుగా విద్యుత్కాంతుల నడుమ, కేరింతల మధ్య బంధుజన ప్రీతితో అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఏసుక్రీస్తు జననం సూచిస్తుందని మరియు ప్రేమ-అప్యాయతలకు ప్రతీక అని తెలుపుతూ ఈ పండుగ శాంతి ప్రపంచానికి నాంది పలుకుతుందని చెప్పారు. ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం చాలా గొప్పదని మరియు ప్రతి ఒక్కరు విధిగా తెలుసుకొని జీవితంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించి సంతోషంగా జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. క్రైస్తవులు క్రమం తప్పకుండా వారు ప్రవేశపెట్టినటువంటి బోధనలను పాటించడం చాలా శు భపరిణామమని తెలియజేస్తూ వారానికి ఒకసారి వారు చేపట్టేటువంటి సామూహిక ప్రార్థనను లోక







సంరక్షణకు చాలా ఉపయోగ పడే విధంగా ఉంటుందని కొనియాడారు. ఏసుక్రీస్తు జన్మించిన విధానం లోకానికే రక్ష లాంటిదని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అన్ని మతాలకు సమతూల్యంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలను సంబరంగా నిర్వహించుకోవడం సువర్ణావకాశంగా పరిగణిస్తున్నామని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపినటువంటి " ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం మరియు వారు ఆలపించిన గేయాలు ఆలోచిపంపజేశాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని రెట్టింపు చేశారు.

# కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి టౌన్, 23 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్ :**
కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి. శనివారం మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ ఎదుట మందమర్రి మండల తహశీల్దార్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్, మంచిర్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మితో కలిసి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. మందమర్రి మండల పరిధిలోని గ్రామాలు, క్యాతన్ పల్లి మున్సిపాలిటీలకు గాను ఒక కోటి 47లక్షల 17వేల 52 రూపాయలు మంజూరు కాగా 147 మంది లబ్ధిదారులకు వివేక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద యువతుల వివాహాల కోసం ఒక లక్ష పదహారు రూపాయల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని, రాబోయే రోజుల్లో కళ్యాణ లక్ష్మి పథకాన్ని లబ్ధిదారులకు లాభం చేకురెలా కాంగ్రెస్ ప్రభుత్వంలో రూపొందిస్తామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో గ్రామ సభలు నిర్వహిస్తామని, రేషన్ కార్డు లేని వారు, పెన్షన్ రాని వారు అందరూ ధరకాస్తు చేసుకోవాలనీ అన్నారు. మిషన్ భగీరథను ప్రారంభించామని చెప్పిన బీఆర్ఎస్



ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఏ ఇంటికి నల్లా నీళ్లు రాలేదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వచ్ఛమైన నీళ్ళు ఇంటి ఇంటికి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, జడ్పిటిసి వేల్పుల రవి, మండల అధ్యక్షురాలు గుర్రం మంగ, మండలంలోని గ్రామ పంచాయితీల సర్పంచులు, పట్టణ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బండి సదానందం, సొతుకు సుదర్శన్, గుడ్ల రమేష్, మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్, నెరువట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేమనపల్లి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే
## గడ్డం వినోద్ వెంకటస్వామి ఘన స్వాగతం పలికిన ప్రజలు

**బెల్లంపల్లి డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్ :**
బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఎమ్మెల్యే గా గెలిచి మొదటి సారి వేమనపల్లి మండలానికి విచ్చేస్తున్న సందర్భంగా వేమనపల్లి మండల మాజీ జడ్పీటీసీ నీల్వాయి ఎంపీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్ నిల్వాయి సర్పంచ్ గాలి మధు ఆధ్వర్యంలో వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామ పంచాయితిలో ఏర్పరచిన మండల కార్యకర్తల సమావేశంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్లంపల్లి లో కాంగ్రెస్ గెలుపుకు పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నికలలో హామీ ఇచ్చిన విదంగానే బెల్లంపల్లి కి రింగ్ బస్ ను పునరుద్ధరించడం జరిగింది. మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలు పెంచడం జరిగింది అలాగే మిగిలినటువంటి హామీలను తొందరలోనే అమలు పరచడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి మండలంలోని సర్పంచులు, వార్డ్ మెంబెర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఐఎన్టియుసి యూనియన్కు టిఎన్టియుసి మద్దతు తెలిపిన టీ మణి రామ్ సింగ్

**బెల్లంపల్లి డిసెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్ :**
సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) సింగరేణిలో జరగనున్న గుర్తింపు



సంఘంఎన్నికలలో ఐఎన్టియుసి యూనియన్కు మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. బెల్లంపల్లిలో వారు మాట్లాడుతూ.. కేంద్ర కమిటీ నిర్ణయం మేరకు ఐ ఎన్ టి యు సి.కి మద్దతు ఇవ్వడం జరుగుతుందని కార్మికులందరూ ఐఎన్ టి యు సి యూనియన్ గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మణి రామ్ సింగ్. తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా అయ్యప్ప స్వామి పడిపూజ

**నిర్మల్ (డిసెంబర్ 23)సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని సాగర్ కాలనీలో కృష్ణ, సురేష్ చారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ అక్షయ్ స్వామి కన్నుల పండువగా నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి,



అయ్యప్ప స్వామి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి రంగురంగుల పూలతో అలంకరించారు. భక్తులు ఆలపించిన అయ్యప్ప స్వామి గీతాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్ :**
మున్సిపాలిటీలో . వీకర్ సెక్షన్ కాలనీలో శనివారం వెర్రబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన సుద్దాల లింగమ్మ.



కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేత. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు బొప్పు కిషన్. టౌన్ ఉపధ్యక్షులు. ఎంబడి శ్రీనివాస్. తగరపు . గంగన్న. అశోక్ . తదితరులు పాల్గొన్నారు.

## బ్లెస్సిడ్ ఆల్ఫోన్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**
రామకృష్ణాపూర్ స్థానిక బ్లెస్సిడ్ ఆల్ఫోన్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ముందస్తు మేరీ క్రిస్మస్ వేడుకలు శనివారం జరిగాయి, ఈ



వేడుకల్లో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు, ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ రెవరెంట్ సిస్టర్ జీనా హెడ్ సిస్టర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు, హెడ్ సిస్టర్ మాట్లాడుతూ.. అందర్నీ భగవంతుడు చల్లగా చూడాలని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -ప్రపంచ దేశాలతో దీటుగా సింగరేణి
## -జీఎం మనోహర్

**మందమర్రి టౌన్, 23 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

కార్మికుల శ్రమతో బొగ్గు వెలికి తీసే స్థాయి నుండి ప్రపంచ దేశాలతో దీటుగా అత్యాధునిక యంత్రాలను ఉపయోగించే స్థాయికి సింగరేణి చేరుకుందని జిఎం ఏ.మనోహర్ అన్నారు. శనివారం మందమర్రి ఏరియా సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో, సింగరేణి పాఠశాల మైదానంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ జెండాను ఆవిష్కరించారు. గౌరవ వందనం అనంతరం కేక్ కట్ చేసి అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థకు సంబంధించిన పలు డిపార్ట్మెంట్ల స్టాల్స్ ను, తినుబండారాలు, సేవా స్టాళ్ల ను ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, సేవా అధ్యక్షురాలు ఏ.సవిత మనోహర్ ప్రారంభించారు. సాయంత్రం సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన 135వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి తెలంగాణ రాష్ట్రానికే తలమానికమని, లక్షలాది మందికి సింగరేణి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. పలు దేశాలలోని బహిరంగ గనులలో అన్ని బొగ్గు గనులకు దీటుగా సింగరేణి సంస్థ పని చేస్తుందని, సింగరేణి ఉత్పత్తి ధ్యేయమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి బాధ్యతగా పనిచేస్తుందని తెలియజేశారు. సింగరేణి కంపెనీ మొత్తానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం నలబై ఆరు మిలియన్ టన్నులు కాగా నలబై మూడు మిలియన్ టన్నులు ఉత్పత్తి చేసి తొంబై మూడు శాతం సాధించటం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో మందమర్రి ఏరియాకు నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం ఇరవై తొమ్మిది లక్షల టన్నులకు గాను సాధించింది ఇరవై ఐదు లక్షలకు గాను నమోదు కాగా ఎనబై ఐదు శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించామని, మిగిలిన మూడు నెలల కాలంలో ఈ ఆర్థిక సంవత్సరంలో సమిష్టిగా పని చేసి ఉత్పత్తి లక్ష్యాన్ని వందకు వంద శాతం సాధించే దిశగా అందరూ పయనించాలని అన్నారు. ఉత్పత్తిని పెంచుకుంటూ, వ్యాయాన్ని తగ్గించుకుంటూ ముందుకెళ్ళాలని సూచించారు. సింగరేణి సేవా సమితి ద్వారా టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, డ్యూటీషియన్ కోర్సు, మగ్గం వర్క్స్, 277 మందికి వృత్తి శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, హెచ్ ఓడీలు, ఐఈడి రాజన్న, ఏరియా అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.












## వైకుంఠ ఏకాదశి వేళ వైష్ణవ ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**మందమర్రి టౌన్, 23 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, అయ్యప్ప, పంచముఖి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కోసం శనివారం తెల్లవారు జాము నుంచే పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలను అలంకరించటంతో దేదీప్యమానంగా వెలిగిపోతూ ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుంది. ధనుర్మాసం శుక్లపక్షంలో వచ్చే ఈ ముక్కోటి ఏకాదశి రోజున ముక్కోటి దేవతలతో కలిసి విష్ణుమూర్తిని గరుడ వాహనంపై ముల్లోకాల నుంచి భూలోకంలోకి అడుగుపెట్టి భక్తులందరికీ దర్శనమిస్తారని, ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరంపరలు చేకూరి, స్వర్గానికి మార్గం తెరుచుకుంటుందని భక్తుల విశ్వాసం. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూజారులు అనంతచారి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఉచిత ప్రసాద వితరణ స్వీకరించారు భక్తులు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి సదానందం, మంద తిరుమల్ రెడ్డి, ప్రభాకర్, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## సిద్ధాంతాలు లేని యూనియన్లను ఓడించండి
## -సిఐటియు నాయకులు

**మందమర్రి టౌన్, 23 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

ఒక సిద్ధాంతంపై కొన్ని యూనియన్ కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయా అని సిఐటియు నాయకులు ప్రశ్నించారు. శనివారం మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 గని పై సింగరేణి ఆధ్వర్యంలో హాజరైన రాష్ట్ర కార్యదర్శి భూపాల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ గెలిచిన సంఘాలు కార్మికులను చైతన్యవంతం చేయకుండా కార్మిక సమస్యలపై పోరాటాలు చేయకుండా యాజమాన్యానికి అనుకూలంగా ఉంటూ పైరవీలకు పాల్పడుతున్న సంఘాలను ఓడించి నిజాయితీగా ఉంటూ కార్మికులకు పలు సమస్యలపై అవగాహన, చైతన్యం కల్పిస్తూ పోరాడే సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిన్నటి ప్రభుత్వ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ లో ఉన్న కొందరు నాయకులు నేడు కండువాలు మార్చి ఇప్పటి ప్రభుత్వ అనుబంధ సంఘమైన ఐఎన్టియుసిలో చేరుతున్నారంటే వీరికి అసలు కార్మికులకు సేవ చేయాలనే ఆలోచన ఉన్నదా అని ప్రశ్నించారు. ఎర్రజెండా పేరు చెప్పుకునే సంఘాలు సైతం సిద్ధాంతాలు వీడి గెలిచాక పైరవీలకు పాల్పడుతున్న యూనియన్లను ఓడించాలని తెలిపారు. గెలిచిన నాయకులు పెరవీలకు పాల్పడుతూ కనీసం కార్మికులకు యాజమాన్యం ఇచ్చే రక్షణ పరికరాలను సమయానికి ఇప్పించలేకుండా సంక్షేమ కార్యక్రమాలైనా క్యాంటీన్లో బలవర్ధకమైన భోజన సదుపాయం కల్పించలేకుండా, గనులలో బూట్లు దోస్తులు ఫోను వంటివి భద్రపరచుకున్నందుకు సేఫ్టీ లాకర్లు కనీసం రెస్ట్ హాలు సౌకర్యం గనులకు వచ్చే రోడ్డు మార్గాన్ని సైతం మంచిగా వేయించలేని గెలిచిన యూనియన్లు ఎందుకని మళ్లీ వారికే ఓటు వేయాలని ప్రశ్నించారు సిద్ధాంత పరంగా యాజమాన్యంపై పోరాడుతున్న సిఐటియు ఇలాంటి యూనియన్లు అవసరం అని అందుకే 27న జరిగే ఎన్నికల్లో ఉదయించే సూర్యుడు సిఐటియు గెలుపులో పాలుపంచుకోవాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అబ్బోజి రమణ, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్ స్వామి, అల్లి రాజేందర్, ఆర్గనైజర్ చైతన్య రెడ్డి, కనకం రమేష్, నామని సురేష్ లు పాల్గొన్నారు.

